మహేష్
ఎంటర్‌ప్రైజెస్



ప్రేమించి పెళ్లిచేసుకో

దర్శకత్వం: కె. హేమాంబరధరరావు

నిర్మాత: కె. మహేంద్ర

జగపతి రిలీజ్

తా రా గ ణం :

మురళీమోహన్, రావు గోపాలరావు

గిరిబాబు, సారధి, ముక్కామల,

సాక్షి రంగారావు, కె. వి. చలం

జయచిత్ర, రమాప్రభ, ఛాయాదేవి,

రమాన్నీ మొదలగువారు

అతిథి నటులు :

సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి

నిర్మాత : కె. మహేంద్ర

దర్శకత్వం : కె. హేమాంబరధరరావు.

కథా సంగ్రహం

రఘురాంప్రసాద్ బాగా వున్నవాడు. అతనికి యిద్దరు బావ మరదులు, విధవరాలైన ఒక అక్కగారు ఉన్నారు. వారి ముగ్గురికీ ముగ్గురు కొడుకులు. వీరు ముగ్గురు ఎవరి మటుకు వారు రఘురాం ప్రసాద్ ఆస్థిని చేజిక్కించుకోవాలని అతని కుమార్తె జయను కోడ లుగా చేసుకోవాలని తాపత్రయ పడుతూంటారు. ఆ యింట్లో రాజీ అనే పనిమనిషి వుంది. నిజానికి ఆ అమ్మాయి పనిమనిషికాదు ఆ యింటి సర్వబాధ్యతలు చూచుకుంటుంది.

ఒకసారి బావమరదులు పారవేసుకొచ్చిన బ్రీఫ్ కేసును సారధి అనే యువకుడు రఘురాంప్రసాద్‌కు తీసుకువచ్చి యిస్తాడు. సారధి ప్రవర్తనచూసి, అతనికి తన ఫ్యాక్టరీ సేల్సు మేనేజరుగా ఉద్యోగం యిస్తాడు. సారధి తన సమర్థతతో ఆ సంస్థను అన్నివిధాలా అభివృద్ధి చేస్తూయుంటాడు. యిది బావమరదులకు, వారి పుత్రులకూ కన్ను కుడుతుంది.

అమెరికానుంచి తిరిగివచ్చిన జయ, పాటల్లోనూ, ఆటల్లోను సారధి నేర్పరితనాన్నిచూసి ప్రేమిస్తుంది. అది అతనికి తెలుపుతుంది. సారధి ఆమెప్రేమను అంతస్థుల వ్యత్యాసం కారణంగా నిరాకరిస్తాడు. రఘురాంప్రసాద్‌కు ఈ విషయం తెలిసి, తన స్నేహితుడయిన ప్రభాకరంతో ప్రస్తావించాడు.

తరువాత సారథిని ఎస్టేటు మేనేజరు సాకుతో జయకు దూరంగా అడవికి పంపిస్తాడు. అడవిలో కొండయ్య మేస్త్రి కూతురు బిజిలీని చూసి సారథి ఆమెను ప్రేమిస్తాడు. బిజిలీ సారథిని ప్రేమిస్తుంది. వారిద్దరి ప్రేమ చివరకు పెళ్ళివరకు వచ్చింది.

రఘురాంప్రసాద్ పెద్దబావమరది కొడుకు గిరి జయను బలవంతంగా పెళ్ళిచేసుకోబోతుంటే సారథి రక్షిస్తాడు. రఘురాంప్రసాద్ సారథిని తన కూతురు జయను వివాహం చేసుకోమని కోరతాడు. కాని సారథి బిజిలీకి యిచ్చిన మాటవల్ల నిరాకరిస్తాడు. రఘురాంప్రసాద్ ఆగ్రహంతో మీ యిద్దరి పెళ్ళి జరగనివ్వనని బెదిరిస్తాడు.

తర్వాత సారథి బిజిలీని పెళ్ళిచేసుకుంటాడా ?
జయ తన ప్రేమను నిలుపుకోగలిగిందా ?
రఘురాంప్రసాదు ఆగ్రహంతో ఏంచేస్తాడు ?
ప్రభాకరం, రఘురాం ప్రసాదుకు యిచ్చిన సలహా ఏమిటి ?
వీటికి సమాధానాలు వెండి తెరపై చూడండి.

పాటలు

పాట 1

రచన : గోపి

పాడినవారు . రామకృష్ణ

పాడని హృదయంలేదు
పాటకోక సమయం లేదు
ఆదరించి – ఆలకించే
మనసుంటే ॥పాడని॥

రాచిలక పాడుతుంది
గోరింక వలపులు గెలిచి
కోకిలమ్మ పాడుతుంది
ఎలమావి చిగురులు మేసి
చిరుగాలి పాడుతుంది
సెలయేటితో గొంతుకలిపి ॥పాడని॥

మరపురాదు మాసిపోదు
పాటకన్న సుఖమేలేదు
జాతిలేదు భాష లేదు
కులమతాల ఘోషే లేదు

ప్రతి గుండెకు సంగీతం
మధురమైన అనుబంధం ॥పాడని॥

పాట 2

రచన : కొసరాజు పాడినవారు : పి. సుశీల

చిట్టి పొట్టి చిన్నోడు
సిగ్గుపడుతున్నాడు
అదదీ ఊ అంటె అదురా
యింత బెదురా ! ॥చిట్టిపొట్టి॥

అందాల చిన్నది హంగులన్నీ ఉన్నది
నీతోటే లోకమంటున్నది
పక్కనుంది చిలక – బంగారు మొలక
రావయ్యా భయపడక
అబ్బ ! నా మాట కాదనక ॥చిట్టిపొట్టి॥

ఆటల్లో ఫస్టు – పాటల్లో బెస్టు
లవ్వులో అయ్యోరామ లాస్టు
మౌనమ్ము చాలించి – మగసిరి చూపించి
ప్రేమించి పెళ్ళిచేసుకో
నన్ను ప్రేమించి పెళ్ళి చేసుకో ॥చిట్టిపొట్టి॥

పాట 8

రచన : డా॥ సి. నారాయణరెడ్డి   పాడినవారు : సుశీల

పచ్చాని కొమ్మమీద - విచ్చిన కన్నెపూలు
విచ్చిన పూలమీద - వెయ్యేసి తుమ్మెదాలు
యాలో! యాలో! యాలో! యాలో! యాలో!

॥పచ్చాని॥

పడుసుదనం విసురంతా
పైరగాలిలో ఉంది
చినదాని పొంగంతా
సెలయేటిలో ఉంది
తొలిమబ్బు మెఱుపేమో
కలికి నడుములో ఉంది
చిగురాకు నునుపేమో
చెక్కిలిలో దాగుంది
ఆ విసురూ ఆ పొంగూ
అలజడి పెడుతున్నాయీ!   ॥పచ్చాని॥

మెఱుపల్లె నావయసే
ఉరుకుతుంది ఓ యమ్మో
చుక్కల్లో నా నగాషే

చిక్కుకుంది అమ్మమ్మో

నేలమీద గడియైనా

కాలునిలవదోలాల

ఎంత చెప్పినా మాట వినదు

ఏమి మనసు అమ్మలాల

ఈ వయసూ, ఈ మనసూ

ఎదురు తిరుగుతున్నాయీ ॥వచ్చాని॥

పాట 4

రచన : కొసరాజు

పాడినవారు : రమేష్, ఆనంద్, రఘురాం

ప్రేమలోనా పడ్డానే చిక్కి చిక్కి
నీ నీడలోనా ఉన్నానే నక్కి నక్కి
నువ్వవునన వే – యస్సన వే
అప్పుడు నేనే లక్కీ – లక్కీ లక్కీ ॥ప్రేమలోనా॥

తిరిగి తిరిగి కాళ్ళు అరిగి దిమ్మెర పోయానే
నీకోసం వేచివేచి నీరైపోయానే
నీ వయ్యారం చూసి చూసి పాకతిన్నానే
నువ్ ప్రేమభిక్ష పెట్టకపోతే ప్రాణంపొయ్యేనే ॥ప్రేమలోనా॥

కొండమీద కోతినైనా తెచ్చి యిస్తానే
నువ్ గోతిలోనా దూకమన్నా దూకిస్తానే

కోరావంటే ఉన్నదంతా రాసియిస్తానే
నువ్ ప్రేమభిక్ష పెట్టకపోతే ప్రాణం పొయ్యేనే॥ప్రేమలోనా॥

ఆకాశంలో హనీమూనుకు తీసుకెళతానే
సముద్రంలో ఈతలు కొడుతూ జల్సాచేద్దామే
ఊటీలోనా బ్యూటీ చూస్తూ ఊగిపోదామే
నువ్ ప్రేమభిక్ష పెట్టకపోతే ప్రాణంపొయ్యేనే ॥ప్రేమలోనా॥

పాట 5

రచన : ఆరుద్ర పాడినవారు : S. P. బాలసుబ్రహ్మణ్యం, P. సుశీల

ఆమె : పిటు పిటులాడే వయసు
ఏదో గడబిడ చేస్తుందీ
నచ్చిన మగవాడే దానిని
మచ్చిక చెయ్యాలి ॥పిటు పిటు॥

మనసైన వాడా – మనువాడ రావా
అతడు : పిటు పిటు లాడే వయసూ
నిన్నూ గడబిడ చేస్తూంటె
ఈ నచ్చిన మగవాడే
దానిని మచ్చిక చేస్తాడూ

ఆమె : అందం తొందర పెడుతుందీ ఆ! ఆ! ఆ!
ఎదలో ఏదో అవుతుందీ ఈ... ఈ... ఈ...
ఊహలు చిందులు వేస్తుంటే
ఉక్కిరి బిక్కిరి అవుతుంది

ఆ ! ఒడిలోన వాలి
నే కరిగిపోనా ॥పిటు పిటు॥

అతడు : శిగలో పువ్వు నవ్వింది - హా... హా... హా
నీ చెంతకు నన్నూ లాగింది
పెదవులు నవ్వూ వెలిగింది
వెచ్చని ముద్దూ యిచ్చింది
ఆ ! సొగసైనదానా
ఎగరేసుకు పోనా ॥పిటు పిటు॥

ఆమె : పూపొదరిల్లూ రమ్మంది
ముచ్చటు తీరుచుకొమ్మంది
కోయిల ఔనని కూసింది
కొమ్మల చాటుకు పోయింది
ఈ ఏకాంత సీమ - ఒకటౌదామా

ఆమె : పిటు పిటు లాడే వయసు
ఏదో గడ బిడ చేస్తూంది

అతడు : నచ్చిన మగవాడే
దానిని మచ్చిక చేస్తాడు
మనసైనదాన మనువాడు కావే ॥పిటు పిటు॥

సాంకేతిక నిపుణులు :

కథ - మాటలు — ఆదుర్తి వెంకటనరసింహామూర్తి

పాటలు — డా॥ సి. నారాయణరెడ్డి-ఆరుద్ర
కొసరాజు - గోపి.

సంగీతం — సత్యం

ఛాయాగ్రహణం — యస్. పార్థసారధి (పాచూ)

కళ — బి. యస్. కృష్ణ

కూర్పు — చౌదుల

దుస్తులు — బి. కొండయ్య

మేకప్ — రమేష్ - నారాయణ

స్టిల్సు — యం. బ్రహ్మానందరావు

పబ్లిసిటి — రాజా

నిర్మాణ నిర్వహణ — కె. బాబూరావు,
వి. పద్మాకరరావు

సహకార దర్శకులు — యస్. గోపాల్

సహాయకులు :

సహాయ దర్శకులు — శశి - సారథి

కెమేరా — సౌజన్యకుమార్

కూర్పు — రామయ్యనాయుడు -
రామ్మోహనరావు

కళ — డి. వెంకటేశ్వరరావు

దుస్తులు — ఇషాద్; మరిడయ్య

మేకప్ — వెంకటేశ్వరరావు

ప్రొడక్షన్ మేనేజరు — బి. బాలసుబ్రహ్మణ్యం

